23న ప్రకాశం పంతులు జయంతి వేడుకలు : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఆంధ్ర కేసరి కీ.శే. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఈ నెల 23న నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 23న ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 10గం.లకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలంకరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయ సిబ్బంది అందరూ హాజరుకావాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

క్యాన్సర్ బాధితునికి అండగా ఏపిజే అబ్దుల్‌కలాం ఫౌండేషన్

విశాలాంధ్ర-కవిటి: క్యాన్సర్ బాధితుని అండగా ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ నిలుస్తుందని ఫౌడేషన్ సభ్యులు అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని కొత్తపుట్టుగ గ్రామంలో గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న నర్తు బంగారమ్మ కుటుంబానికి ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు పరామర్శించి వారి యొక్క బాగోగులు తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం సంస్థ తరఫున పదివేల రూపాయలు నగదును అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాధితులకు అలాగే దురదృష్టవశాత్తు యాక్సిడెంట్లకు గురైనటువంటి బాధితులకు,ఇతర కారణాలవల్ల లేదా దుర్భరమైన ఆర్థిక పరిస్థితి కారణంగా సకాలంలో మెరుగైన చికిత్స పొందలేనటువంటి బాధితులకు తక్షణ సహాయం రూపంలో కొంత మొత్తాన్ని నగదు రూపంలో అందజేసి వారి యొక్క కష్టాలలో వారికి తోడుగా ఉండాలన్నదే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బల్ల కాంతారావు, నర్తు సోంబాబు, నర్తు బాలకృష్ణ, నర్తు ఉమాపతి, పొదరిల్ల రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

55వ సారి రక్తదానం చేసిన తైక్వాండో శ్రీను

మెగా స్టార్ చిరంజీవిపై అభిమానం చాటుకున్న శ్రీను

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: శ్రీకాకుళం జిల్లాలో మెగా అభిమానులను ఏకతాటిపై నడిపిస్తున్న రథ సారధి, అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను 55వ సారి రక్తదానం చేశారు. మెగాస్టార్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో నేను సైతం అటూ ఆయన బ్లడ్ డోనేషన్ చేశారు. చిరంజీవి యువతకి, మెగా ఫ్యామిలీ అభిమానులకి స్ఫూర్తిగా నిలిచారు. 55వ సారి రక్తదానం చేసి మెగాస్టార్ చిరంజీవిపై తనకు ఉన్న అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. యువకులను రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించడంతో పాటు స్వయంగా శ్రీను ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 55వ సారి రక్తదానం చేసిన తైక్వాండో శ్రీనును అక్కడికి హాజరైన అతిధులంతా కూడా అభినందించారు. శ్రీకాకుళం జిల్లాకి శ్రీను సేవలు అవసరమని ఈ సందర్భంగా వారంతా కొనియాడారు.

కాంట్రాక్ట్ పద్ధతిలో పీపీఎం పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జిల్లా క్షయ నివారణ సంస్థ నందు ఒక సంవత్సరం కాలపరిమితిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకానికి దరఖాస్తు కు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టిబి నివారణ అధికారి డాక్టర్ ఎన్.అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. రోస్టర్ పద్ధతిలో నియామకం లో బాగంగా ఈ పోస్టు ఓపెన్ కేటగిరీ లో నియామకం ఉంటుందని అర్హత గల అభ్యర్థులు ఈ నెల 21 వ తేదీ నుంచి 28 వరకు రిమ్స్ ఆసుపత్రి లోని జిల్లా క్షయ నివారణ అధికారి కార్యాలయం, టిబి యూనిట్ రూమ్ నెంబర్ 24 లో తమ దరఖాస్తు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు స్వీకరించటం జరుగుతుందన్నారు. బయోడేటా తో పాటు విద్యార్హత ల సంబంధించి జిరాక్స్ కాపీలతో పాటు ప్రిపరన్సియల్ అర్హత సర్టిఫికేట్, 4 వ తరగతి నుంచి 10 వ తరగతి స్టడీ సర్టిఫికేట్ లు, జిరాక్స్ కాపీలు జతచేసి ఇవ్వాలి అని తెలిపారు. జిల్లా వెబ్ సైట్ (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.శ్రీకాకుళం.ఏపీ.జీవోపీ.ఇన్)లో అప్లికేషన్ తో పాటు పూర్తి వివరాలను పొందుపరచటం జరిగిందని తెలిపారు.

సముద్రంలో మునిగి విద్యార్థి మృతి... మరో విద్యార్థి అస్వస్థత

పాత చిత్రం

విశాలాంధ్ర -పలాస/వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి శివసాగర్ బీచ్ సముద్రంలో ఆదివారం సాయంత్రం మునిగి ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి సుంకు అక్షయ (12) మృతిచెందగా మరో విద్యార్థి చింతాడ రాజేశ్వరి అస్వస్థతకు గురైంది. స్థానికులు, వజ్రపుకొత్తూరు పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. కాశీబుగ్గ మారుతీ నగర్ తాళాసు రంగారావు కోటర్స్‌లో సుంకు అర్జున్, కృష్ణవేణి నివాసం ఉంటున్నారు. సుంకు అక్షయ ఇంటి వద్ద ఆడుతున్న సమయంలో తన మేనత్త అక్కుపల్లి బీచ్‌కు వెళ్లితున్నారని తెలిసి తన తల్లి దండ్రులకు చెప్పకుండా తన స్నేహితులతో కలిసి మధ్యాహ్నం బీచ్‌కు వెళ్ళింది. బీచ్‌లో అంతమంది స్నానాలు చేస్తున్న సమయంలో సుంకు అక్షయ, చింతాడ రాజేశ్వరి ఇద్దరు సముద్రం లోపలికి వెళ్ళారు. ఒక్కసారిగా అలలు తాకిడికి ఇద్దరు విద్యార్థులు తిరగ బడడంతో అక్షయ, రాజేశ్వరి సముద్రం నీరు తాగి ఇబ్బంది పడుతుండడం సముద్రంలో ఉన్న స్థానికులు చూసి ఇద్దరు విద్యార్థులను బయటకు తీసుకు వచ్చారు. అప్పటికే అక్షయ మృతి చెందగా రాజేశ్వరి అస్వస్థతకు గురికావడంతో పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రాజేశ్వరి వాంతులు చేయడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మేఘన వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం రాజేశ్వరి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఇదిలా ఉండగా అక్షయ సముద్రంలో మునిగి చనిపోయిందని విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పలాస ఆసుపత్రికి చేరుకున్నారు. విగత జీవిగా ఉన్న అక్షయను చూసి అర్జున్, కృష్ణవేణిలు నేలపై పడి కన్నీరు మున్నీరుగా విలపించిన దృశ్యం పలువురిని కంట తడి పెట్టించింది. అక్షయ కాశీబుగ్గ సాయికాలనీలో ఏడో తరగతి చదువుతుంది. మృతురాలి తల్లిదండ్రులు ఒక జీడి పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్నారు. అక్షయ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వజ్రపుకొత్తూరు ఎస్సై మధుసూదనరావు తెలిపారు.

విద్యాశాఖలో వింత ధోరణులు



విశాలాంధ్ర-ఆమదాలవలస: విద్యాశాఖ పనితీరులో వింత పోకడలు తేట తెల్ల మవు తున్నాయి. ఒక పోస్టులో ఇద్దరు అధికారులు ఉన్నట్లు ధ్రువీకరించింది. శాఖాపరమైన కార్యక్రమాలు నిర్వహణకు గాను 18వ తేదీన విడుదలైన ప్రొసీడింగ్ కాపీలు డీఈవో లుగా ఇరువురి పేర్లు ప్రస్తావించటం ఉపాధ్యాయుల్లో సందిగ్ధత నెలకొంది. ఏడి వెంకటేశ్వరరావు డీఈవో గా విధులు నిర్వహిస్తుండగా నిన్న జిల్లా నుండి పలువురు ఉపాధ్యాయులను భీమిలి లో జరుగుతున్న సిమేట్ సమగ్ర శిక్ష ఉమ్మడిగా అందిస్తున్న టీచర్ లీడర్ ఆరు రోజుల శిక్షణ తరగతులకు హాజరవ మని 18 ఆగస్టు 23 తేదీతో ఇచ్చిన ప్రొసీడింగ్స్ లో ప్రస్తుతం డీఈఓ పేరు ఎం జ్యోతి కుమారి అని ప్రొసీడింగ్స్ క్రింది భాగంలో కుడి వైపు డీఈవో గా ఏడి వెంకటేశ్వరరావు పేరు ఇలా ఒకే ప్రొసీడింగ్స్ లో ఇద్దరి పేర్లను డీఈవో హెూదా లోనే ఇవ్వడం జిల్లా విద్యాశాఖలోనూ ఉపా ధ్యాయ వర్గాల్లోనూ గందరగోళం నెలకొని ఉంది. డీఈఓ ఎఫ్ఏసి బాధ్యతలు 6 ఆగస్ట్ 23 న విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఏడి వెంకటేశ్వరరావు ఆగస్టు 7న విధుల్లో చేరారు. అంతవరకు ఎఫ్ఏసి బాధ్యతలు చూసిన ఆర్జేడి జ్యోతి కుమారి రిలీవ్ అయ్యారు.ప్రస్తుతం శ్రీకాకుళం డీఈవో గా ఏడి వెంకటేశ్వరరావు విధులు నిర్వహిస్తున్నారు. పదిమందికి జ్ఞానాన్ని అందించే ఉపాధ్యాయులు, వారిని నియంత్రిస్తున్న అధికారులు, ఉన్నతాధికారులు ఇటువంటి ఆదేశాలు అధికారికంగా అందించటం చర్చనీయాంశం అయింది.

పంట దిగుబడికి సస్యరక్షణ పద్ధతులు పాటించాలి



విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పంట దిగుబడి పెరగాలంటే పొలంలో మేలైన సస్యరక్షణ పద్ధతులను పాటించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అయినా నక్క చిరంజీవి రావు అన్నారు. ఇందులో భాగంగా ఆముదాలవలస మండలం చేపేనపేట గ్రామంలో వరి పంటలో జిగురు పోసిన పసుపు అట్టలను మరియు పక్షిస్తావరాలను పెట్టించారు. వీటిని పంటలో ఉంచడం వలన ఎంతో మేలు జరుగుతుందని తెగుళ్లు మరియు దోమ ఉధృతిని తెలుసుకొని నివారణ చర్యగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో మేలైన యాజమాన్య పద్ధతులను చేయవచ్చునని తెలిపారు. వరి పంటలలో ఈ విధంగా రాజీలేని సూత్రాలను రైతులతో ఆచరింప చేసేలా క్షేత్రస్థాయిలో మా సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతిరావు, లక్ష్మి, కృష్ణవేణి, జానికిరామ్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-రణస్థలం : శాఖా గ్రంథాలయంలో ప్రతి ఆదివారం జరిగే చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ముందుగా దినపత్రికల పఠనం, కథలను చదివించడం, జాతి నాయకుల జీవిత చరిత్రను చదివించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే పుస్తకాన్ని అలవాటు చేసుకోవాలని, తద్వారా భవిష్యత్తులో మీరు అనుకున్న గమ్యాన్ని చేరుకోగలుగుతారని తెలియజేశారు. తదనంతరం అచ్చులు హల్లులతో కూడిన ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమకారుల సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : గ్రంథాలయ ఉద్యమకారులు పాతురు నాగభూషణం సేవలు మరువలేనివి అని, సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయాధికారి కె రామకృష్ణ అన్నారు. ఉద్యమ కారులు నాగభూషణం 116వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రందాయాలు స్థాపన కోసం ఎంతో పోరాటం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో పాఠకులు, సహాయకులు బాబూరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

30శాతం కూడా వై.సి.పితో లేరు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : కులాన్ని ఆసరాగా చేసుకుని రాజకీయ ప్రకటనలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టడం సరికాదని బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుద్దాల నిర్మల అన్నారు. ఆదివారం తన నివాసంలో పార్టీ కేడర్‌తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతు కొందరు వై.సి.పి నాయకులు రెడ్డిక కులస్తులంతా అధికార పార్టీతోనే ఉన్నారని అవాస్తవ ప్రకటనలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. కనీసం 30%మంది రెడ్డిక కులస్తులు కూడా వై.సి.పితో లేరని ఆమె అన్నారు. అధికార పార్టీకి చెందిని రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్ హోదాలో ప్రకటన చేసి, పార్టీ ముఖ్యుల దగ్గర మెప్పు పొందలానుకోవడం భావ్యం కాదని అన్నారు. 130గ్రామాల్లోని రెడ్డిక సామాజిక వర్గానికి చెందిన వారితో ఆయన సమావేశమై అభిప్రాయాలు సేకరించారా ? ఏ ఒక్కరికైనా రెడ్డిక కార్పొరేషన్ ఋణాలు ఇచ్చారా ? రెడ్డిక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా చెప్పుకునే ముఖ్యమంత్రి నియోజకవర్గంలో రెడ్డిక కులస్థులకు ఎమ్మెల్యే టికెట్టు ఇచ్చారా లేదా భవిష్యత్‌లో ఇస్తారా ? అని ప్రశ్నించారు. తప్పుడు ప్రకటనలు చేస్తే ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో ఆశి సత్యం, రామ్మూర్తి, రామారావు, విశ్వనాధం, యశోద తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నేల సారవంతం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలం ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా ఎచ్చెర్ల గ్రామంలో సిబ్బంది రైతుల చేత ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో సహజ ఎరువులను తయారు చేయించారు. ఈ సందర్భంగా సిబ్బంది శ్రీదేవి, తులసి మాట్లాడుతూ గ్రామంలో ఘనజీవామృతం తయారుచేయించామని దీనిని పంటలకు ఉపయోగించడం వలన నేలలో మొక్కలు ఎదుగుదలకు అవసరమైన సూక్ష్మజీవుల వ్యవస్థ అభివృద్ధి చెంది నేల సారవంతంగా మారుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను చేయిస్తున్నామని అన్నారు.

బొడ్డేపల్లిని కలిసిన సీపీఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర - గార: సీనియర్ కమ్యూనిస్టు నేత బొడ్డేపల్లి నరసింహులను భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆదివారం శ్రీకాకుళం నగరంలోని హడ్కో కాలనీలో ఉన్న బొడ్డేపల్లి స్వగృహంలో కలుసుకుని యోగక్షేమాలతో పాటు జిల్లాలో పార్టీ ప్రజాబిష్ట కార్యక్రమాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీలో బొడ్డేపల్లి నాడు చేసిన ప్రజా సేవలు గురించి జిల్లా కార్యదర్శి కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్ర, కేంద్రాల్లో ఉన్న అధికార పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు గురించి మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఎఐటియుసి గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, బమ్మిడి వేణుగోపాల్ ఉన్నారు.

ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా దోమల వ్యాప్తిని అరికట్టాలి

అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్.అనురాధ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా దోమల వ్యాప్తిని అరికట్టాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్. అనురాధ అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎన్. అనురాధ సర్ రోనాల్డ్ రాస్ చిత్ర పఠానికి పూల మాలవేసి అనంతరం జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమములో ఆమె మాట్లాడితూ 1897 ఆగస్టు 20న దోమల నివారణ దినోత్సవంగా ప్రకటించారన్నారు. దోమల నుంచి మలేరియా వ్యాపిస్తోందని సర్ రోనాల్డ్ రాస్ కనుగొనడంతో అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. దోమలు కుట్టడం వల్ల అనేక వ్యాధులు ప్రబలుతున్నాయి. వ్యాధులు ప్రాణాంతకంగా మారే అవకాశు ఉంది. మలేరియా, ఫైలేరియా, డెంగీ వంటి ఎన్నో వ్యాధులకు దోమలే కారణమన్నారు. రసాయనాలతో కూడిన అనేక రకాల లిక్విడ్ లు, క్యాయిల్స్ వంటివి మార్కెట్లో లభిస్తున్నాయి. వీటిని ఉపయోగించడం వల్ల మరికొన్ని వ్యాధులు ప్రబలే ప్రమాదం లేకపోలేదని, ముందుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దోమల నివారణకు వైద్యశాఖ ద్వారా పలు అనేక చర్యలు చెపడుతుందన్నారు. ఈకార్యక్రమానికి జిల్లా మలేరియా అధికారి పి.వి.సత్యనారాయణ, ఎ.ఎం.ఓ ఎస్.శ్రీనివాస్, డి.సి.శ్రీకాంత్, ఎస్.యు.ఓ సూరి అప్పారావు, సామాజిక వేత్త మంత్రి వెంకటస్వామి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి ఆద్య వైద్యానికి పలువురు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ గ్రామం చెందిన 9 నెలల చిన్నారి ఆద్య హెచ్ ఎల్ హెచ్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతుంది. ఈ మేరకు పలువురు దాతలు స్పందించి శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ వి జే చారిటి హౌస్ ద్వారా ఎస్ వి జే ఉపాధ్యాయులు, విద్యార్థులు 15 వేల 816 రూపాయలు ఆద్య కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పివో భాస్కరరావు,ఆర్ మహేష్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రమైన కవిటి లో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఇటీవల ప్రగడపుట్టుగకు చెందిన వాలంటీర్ చిరంజీవి పాప ఆధ్యా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని విద్యార్థులు అందరూ తల్లిదండ్రులకు చైతన్య పరచి 6వేల 500 రూపాయలు ఆద్య తాతయ్య తులసయ్యకు శనివారం పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సేవా దృక్పథానికి మెచ్చుకొని కరస్పాండెంట్ లోళ్ళ రాజేష్ విద్యార్థులకు వారి యొక్క తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. మండలలోని ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన యాండ్రాపు చిరంజీవి అంజిలి దంపతుల 9 నెలల ముద్దుల కుమార్తె చిన్నారి ఆద్య అరుదైన వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని వలసలో వున్నారువంటి ధర్మపురం యువకులు ఫోన్ పే ద్వారా ఆ చిన్నారి హాస్పిటల్ ఖర్చు నిమిత్తం తమ వంతుగా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఆ చిన్నారి ఆపరేషన్‌కు 20 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు.ఒక మధ్యతరగతి కుటుంబం నుండి వాలంటీర్గా పని చేస్తున్న తండ్రి చిరంజీవి దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.దాతలు ఎవరైనా ముందుకొచ్చి సహాయం చేయాలని కోరారు. మండలంలోని దూగానపుట్టుగ గ్రామానికి చెందిన స్నేహిత ఫౌండేషన్ యువత 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఆ చిన్నారి ఆపరేషన్కు 20 లక్షల వరకు ఖర్చు అవుతుంది అని డాక్టర్లు చెప్పారు ఒక మధ్యతరగతి కుటుంబం నుండి వాలంటీర్ గా పని చేస్తున్న తండ్రి చిరంజీవి దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. మరింత మంది దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందజేసి ఆ చిన్నారిని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్నేహిత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే పని చేస్తాం : మంత్రి డా. సీదిరి

రూ.70లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-పలాస: ప్రజల కోసమే తాము పని చేస్తామని, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడానికి అన్ని వేళల సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 6వ వార్డు పరిధి చినబాడాం, అంతరకుడ్డ, పెసరపాడు గ్రామాల్లో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ కాశీబుగ్గ ఎల్.సి గేటు వలన ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడేవారని, ఫ్లై ఓవరు బ్రిడ్జి నిర్మాణంతో సమస్యలు పరిష్కరమవుతాయని అన్నారు. చినబాడాం నుంచి అంతరకుడ్డ గ్రామం వరకు ఉన్న రహదారి పూర్తిగా ధ్వంసమైందని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. వైసీపీ హయాంలో కోటి రూపాయల నిధులతో పూర్తి స్థాయిలో రహదారి వేశామని అన్నారు. ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పెద్ద ఎత్తున సంక్షేమాన్ని అందిస్తున్నారని అన్నారు. పుట్టిన పిల్లవాడి నుంచి పండు ముసలివాళ్ల వరకు ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన జగనన్నదేనని అన్నారు. గతంలో విద్యాలయాలు ఎలా ఉండేవో ప్రతి ఒక్కరికి తెలుసునని, పాఠశాలలు బాగు చేసే పని ఏ ప్రభుత్వం ఆలోచించలేదని, కాని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేశాక నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారని అన్నారు. చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల వేల మళ్లీ అబద్దాలు మీకు చెప్పి మిమ్మలను లోబరుచుకోవాలని చూస్తున్నాడని అన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు అప్పుడు చేయలేనిది ఇప్పుడు ఎలా చేస్తాడని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే జగనన్న ఇస్తున్న పథకాలు అన్ని మూలన పడేస్తాడని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు హనుమంతు వెంకటరావు దొర, పలాస ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రబాబు, వైస్‌చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బొర క్రిష్ణారావు, కౌన్సిలర్ ప్రతినిధులు దువ్వాడ రమణయ్య, బల్ల శ్రీనివాస్‌దొర, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, కోఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాసరావు, బమ్మిడి సంతోష్‌కుమార్, రోనంకి వెంకటరమణ, జోగారావులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు





విశాలాంధ్ర-రణస్థలం: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఎచ్చెర్ల నియోజవర్గం రణస్థలం మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో ఆగస్టు 20 తేది న ఉదయం 10గంట లకు ఎచ్చెర్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొత్తకోట్ల సింహాద్రి నాయుడు ఆధ్వర్యం లో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా సింహాద్రి నాయుడు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ టెలి కమ్యూనికేషన్, శాస్త్ర సాంకేతిక రంగాల్లో, దేశం, జాతి ఐక్యత కోసం పాటుపడ్డారన్నారు. తక్కువ సమయంలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టి భారత దేశానికి, భవిష్యత్ తరాలు కోసం ఎన్నో పథకాలు ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ కె.లక్ష్మీ, కె.జోగినాయుడు, మీసాల గణేష్, రమణ, వై.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : భారతదేశం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని టెక్కలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చింతాడ దిలీప్ కుమార్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బోరుబద్ర లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి, ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేషన్ మెంబర్ కోత మధుసూదనరావు, సీనియర్ నాయకులు, పేడాడ పరమేశ్వరరావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ ఈ రోజు ఇంత టెక్నాలజీ అభివృద్ధి చెందాటానికి కారణం రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అనంతరం భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పార్టీలకు అతీతంగా తెలుగుదేశం నాయకులు, స్టేట్ స్పోక్ మెన్ అప్పిన వెంకటేష్, వైసీపీ నాయకులు, స్థానిక సర్పంచ్ భర్త బుసకల లక్ష్మీ కాంతంలక్ష్మయ్య అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇచ్ఛాపురం పాపారావు, యువకులు చింతాడ రేవంత్, పలువురు కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.

అరసవల్లిలో : భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతోత్సవాన్ని ఆదివారం స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి, కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశాన్ని 21వ శతాబ్దంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి పరచిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. దేశ అభివృద్ధి కొరకు కంప్యూటర్ వ్యవస్థ దేశంలో ప్రవేశపెట్టి ఈరోజు భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచంలో అగ్రగామి దేశాల మధ్య ఉండడానికి కారణం రాజీవ్ గాంధీ అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధికి బాటలు వేసిన వ్యక్తి,ఉన్నత విద్య, విద్యారంగంలో మౌలిక మార్పులు చేసిన ఘనత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఉదారమైన స్వభావము, నీతి, నిజాయితీలకు గాంధీ కుటుంబం పెట్టింది పేరుని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశేళ్ల గోవింద మల్లిబాబు, అంబటి కృష్ణారావు,పైడి నాగభూషణ రావు, రెల్ల సురేష్, మంత్రి నరసింహమూర్తి,లఖినేన సాయిరాం,బొచ్చ రమణ,పి.జె.నాయుడు, అంబటి దాలినాయుడు, దాలయ్య, రెహమాన్, కొండయ్య, లఖినేన సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల సంచారంతో ప్రజలు భయాందోళన

విశాలాంధ్ర-జలుమూరు: మండలం చల్లవానిపేట కూడలి. గ్రామంలో రోజు రోజుకు కుక్కల సంఖ్య పెరగడంతో ప్రజలు, ప్రయాణికులు ప్రయాణించాలంటేనే హడలెత్తిపోతున్నారు. చల్లవాని పేట కదలిలో రాత్రి సమయంలో గుంపులు గుంపులుగా ఉండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. పాఠశాలకు వెళ్లి, వచ్చే సమయాల్లో- పలువురు విద్యార్థిని విద్యార్థులు అవి ఎక్కడ వారిపై దాడి చేస్తాయోనన్న భయంతో వణికిపోతున్నారు. కుక్కలు సైరవిహారంపై పంచాయితీ.. సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టాలని పలువురు కోరుచున్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్ పాట చిరస్మరణీయం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రజా యుద్ధనౌక గద్దర్ చిరస్మరణీయుడని, తెలుగు సాహిత్యం ఉన్నంతవరకు అతని పాఠశాలమని విశ్వ సాహితీ అధ్యక్షులు పివిఎస్ మాస్టర్ అన్నారు. విశ్వసాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యమ కవి గద్దర్ సంస్మరణ సభ లో చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విప్లవోద్యమంలో గద్దర్ లేని లోటు పూడ్చలేనిదని, ఆయన పాటలు చిరస్థాయిగా నిలుస్తాయని కవి బగాది వెంకట్రావు అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో గద్దర్ స్థానం మరువలేనిది అన్నారు. ఉపాధ్యాయులు, రచయిత పూజారి సూర్యనారాయణ మాట్లాడుతూ గద్దర్ జీవిత పోరాటం మరువలేనిది అన్నారు. కుప్పిలి చంద్రమౌళి మాస్టర్, కె.వి రాజారావు, గురువుబెల్లి కృష్ణారావు, నాయనపాత్రుని చంద్రశేఖర్, వాసుదేవరావు, మెట్ట తేజేశ్వరరావు గద్దర్‌కు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

వరి 'లైన్ షోయింగ్' విధానంలో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-గార : మండలం వత్సవలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లైన్ షోయింగ్ విధానంలో వరి నాట్లు వేయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇంఛార్జి గణమ్మ మాట్లాడుతూ సాధారణ పద్ధతికంటే లైన్ పద్ధతిలో సాగు చేయడం వలన పంటకు సూర్యరష్మి, గాలి వెలుతురు బాగా తగిలి ఎక్కువ పిలకలు వచ్చి దిగుబడి పెరుగుతుందన్నారు. అలాగే పంటకు దోమ మరియు తెగుళ్లు బెడద నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు. వరి పంటలో రాజీలేని సూత్రాలు పాటించాలని పంట దిగుబడికి సస్యరక్షణ పద్ధతులు తప్పకుండా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

I.A.292/2022 in O.S.59/2018

Between:
Bankuru Dali Naidu ... Petitioner/Plaintiff

And:
Bankuru Ramana Murthy and 10 others. ... Respondents/Defendants

NOTICE

To:
Respondents/Defendant No.8:
1) Smt. Jagarapu Dhanalaxmi, W/o.Srinivasa rao, aged 42 years, Housewife, DTDC Courier, Beside Appalaraju Satram, RIMS Hospital Road junction, Balaga Srikakulam District.

Please take notice that the above named Petitioner/plaintiff filed the above case I.A.292/2022 in O.S.59/2018 against you and the matter coming for your appearance and stands posted to 30.08.2023 on that day you are personally or through advocate attend before the Honourable Court at 10.30 AM failing which the Honourable Court is decided under the court of Law.

(By Order of the Court)

Bobbili
Dt: 18.08.2023

Manthini Simhachalam
Advocate, Bobbili,
Vizianagaram District,
Cell No.9440963385

మా ఉపాధ్యాయుడిని మార్చొద్దు

ఫ్లకార్డులతో పాఠశాల ఎదుట నిరసన

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని మార్చవద్దని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పార్టీలకతీతంగా గ్రామస్తుల యావన్మంది ముక్తకంఠంతో పలు నినాదాలు చేస్తూ ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ, ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయుడు ఇక్కడనే ఉండేలా ప్రభుత్వ అధికారులు, పాలకులు ఆ దశగా చర్యలు చేపట్టాలనే సంఘటన మెలియాపుట్టి మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని మార్చోద్దని పెద్ద పద్మాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు యావన్మంది శనివారం నాడు మండలంలోని పెద్ద పద్మపురం గ్రామంలో ఒక ఉపాధ్యాయుడుకి విద్యాశాఖ స్థానచలనం చేస్తున్న విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు తరగతిగదిలోనికి విద్యార్థులను పంపించకుండా పాఠశాల ఎదుటే విద్యార్థులతో పాటు ఫ్లకార్డులు పట్టుకొని, నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి మాలతి శ్రీధర్, స్థానిక వైకాపా నాయకులు బైపోతు తేజేశ్వరరావులు మాట్లాడుతూ తమ ప్రాథమిక పాఠశాలలో సుమారు 62 మంది వరకు విద్యార్థులున్నారని ఇటీవల విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలోనున్న ఉపాధ్యాయులను అవసరమైనా మరో పాఠశాలకు స్థానచలనం చేయమని విద్యాశాఖ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని దీంతో తమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నారాయణమూర్తి అనే ఉపాధ్యాయుడు మరో పాఠశాలకు బదిలీ అవుతున్నట్టు సమాచారం రావడంతో ఈ విద్యా సంవత్సరం మధ్యలోనున్న తమ పిల్లలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని కావున ఆ ఉపాధ్యాయుని బదిలీ తక్షణమే నిలిపివేయాలన్న ఉద్దేశంతో పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని అందులో ఒక ఉపాధ్యాయుడు డిసెంబరులో పదవీవిరమణ కానున్నారని, ఇప్పుడు ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయుడిని మరో పాఠశాలకు బదిలీ చేస్తే ఈ విద్యా సంవత్సరం లో ఇద్దరు మాత్రమే మిగులుతారని దీంతో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదనను వ్యక్తపరిచారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖధికారి దేవేందర్‌రావు పాఠశాలకు చేరుకోవడంతో ఇక్కడ జరిగిన విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు సమన్వయంతో వ్యవహరించి ఎంఈఓకు వినతిపత్రం అందిస్తూనే ఆ ఉపాధ్యాయుడిని ఇక్కడే కొనసాగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇదే అంశంపై అక్కడికి విచ్చేసిన ఎంఈఓ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ చేశామని తెలియజేస్తూనే తక్షణమే విషయాన్ని పై అధికారుల దృష్టిలోకి తీసుకువెళ్ళనున్నట్టు తెలిపారు. నిరసన ప్రక్రియలో విద్యార్థులతో పాటు గ్రామ సర్పంచ్ ప్రతినిధి మాలతి శ్రీధర్, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు బైపోతు తేజేశ్వరరావు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులున్నారు.

చిన్ననాటి మిత్రుడు కుటుంబానికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని ప్రగడ బుట్టుగ గ్రామానికి చెందిన యాంద్రపు చిరంజీవితో కలసి 2005-6 సంవత్సరంలో పదవ తరగతి చదివిన నాటి మిత్రులు 78 వేల 801 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన ఎంద్రపు చిరంజీవి అంజలి దంపతుల తొమ్మిది నెలల కుమార్తె హెచ్ ఎల్ హెచ్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న తోటి మిత్రులు విశ్రాంత ఉపాధ్యాయులు పండి బలరామమూర్తి, పాండవ రామారావు చేతుల మీదుగా చిరంజీవి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యుడు ప్రవీణ్,వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్ తో పాటు పలువురు స్నేహితులు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం మండలం ధర్మపురం గ్రామానికి చెందిన యువకులు నగదును సేకరించి చిన్నారి ఆద్య హాస్పిటల్ ఖర్చులకు తమ వంతుగా 25వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆద్య ఆపరేషన్ కు 20 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేయడంతో మధ్యతరగతి కుటుంబం నుండి వాలంటీర్ గా పని చేస్తున్న తండ్రి చిరంజీవి దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. మరింత మంది దాతలు ముందుకొచ్చి సహాయం అందచేయాలని కోరారు. కవిటి మండలంలోని ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన యాన్ద్రపు చిరంజీవి, అంజలి దంపతుల తొమ్మిది నెలల చిన్నారి ఆద్యా "హెచ్ ఎల్ హెచ్" అనే అరుదైన వ్యాధితో బాధపుతున్న విశయం ప్రచార మాధ్యమాలు ద్వారా తల్లి, తండ్రి తెలియ జేయగ అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ దృష్టికి వచ్చి వెంటనే స్పందించి తక్షణ సహాయంగా 15 వేల రూపాయలు చిన్నారి ఆద్య ఇంటికి సంస్థ సభ్యులు వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల ద్వారా మేథాశక్తి

విశాలాంధ్ర-పలాస : వ్యాసరచన పోటీలు ద్వారా విద్యార్థుల్లో మేథాశక్తి పెరుగుతుందని పలాస శాఖ గ్రంథాలయ సంచాలకులు రాంబాబు అన్నారు. మండలంలోని నీలావతి గ్రామంలో ఉద్దాన విద్యా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో యు.వి.వి గ్రంథాలయం ప్రథమ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ వ్యక్తిత్వ, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహిస్తే విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. గ్రంథాలయాలు అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని పఠనం చేస్తే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో అతి పద్ద గ్రంథాలయం ఏర్పాటు చేసి విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా అవకాశం కల్పించిన ఉద్దానం విద్య అభివృద్ధి వేదిక నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం 65 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. 6,7 తరగతులకు జరిగిన జూనియర్ విభాగంలో డి అస్మిత, టి నవసాహిత్, పి.చిరంజీవి, జాహ్నవి, హిందూలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలవగా 8,9,10 వ తరగతులకు జరిగిన సీనియర్ విభాగంలో బి.లాస్య, యస్.జ్యోష్ణ, జే. హిందూ, కె.అమృత, కె.హాసిని వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రోత్సాహక బహుమతులకు ఎంపిక కాగా వారికి బహుమతులు, షీల్డ్ ప్రదానం చేశారు. స్థానిక లైబ్రేరియన్ గా సేవలు అందిస్తున్న గీతాంజలిని కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రములో అధ్యక్షులు ఇసాకోటి జోగారావు, కార్యదర్శి బొడ్డు చిన్నారావు, గ్రంథాలయ నిర్మాణ కమిటీ కుత్తుం ప్రకాశరావు, గ్రంథాలయ నిర్వహణ కమిటీ కన్వీనర్ పాలిన కృష్ణారావు, ఉపాధ్యక్షులు పి.గీతమ్మ, ఆర్థిక కార్యదర్శి యంపళ్ళ కామేష్, అకడమిక్ సెల్ కన్వీనర్ పోతనపల్లి బాలరాజు, తెప్పల వాసు, జినగ సీతారామయ్య, కుత్తుం వినోద్ కుమార్, తంగుడు ఖగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా పెన్షనర్ల సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 14వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2017 నుంచి రావలసిన పెన్షన్ రివిజన్. వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కార్యదర్శి కేఎస్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ జిల్లాలో పెన్షనర్ల సమస్యలపై చర్చించారు. ఈ సమావేశానికి జిల్లా నలువైపుల నుండి సుమారు 150 మంది వరకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మన్మధరావు, సహాయ కార్యదర్శి డి.పోలయ్య, ఎన్ అప్పలరాజు, జి.రామారావు, పి మల్లేశ్వరరావు, ఎం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

సిక్కోలులో మెగా రక్తదానం

మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలలో భాగంగా నిర్వహణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : మెగా స్టార్ చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా ఆదివారం నగరంలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత జిల్లా శాఖ ఆద్వర్యంలో అరసవల్లిలోని ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ వర్మ, వ్యాపారవేత్త రాజా, దళిత జెఏసి నేత డా.కంఠ వేణు, కె.వెంకటేశ్వరరావు, జి.ప్రసాద్, అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను, ఉత్తరాంధ్ర కార్యదర్శి వైశ్యరాజు మోహన్‌లు అంతా కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో మెగా స్టార్ చిరంజీవి అభిమానులతో పాటు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఐకానిక్ స్టార్ అల్లు అర్జున, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్ అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ ఆద్వర్యంలోని బృందం రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ వర్మ మాట్లాడుతూ మెగా స్టార్ చిరంజీవి అభిమానులు నిస్వార్థ సేవకులు అన్నారు. అభిమానులు చేసే రక్తదానం ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతుందన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను మాట్లాడుతూ తమ అభిమాన నటుడు, మెగా స్టార్ చిరంజీవి ఇచ్చిన స్ఫూర్తితో గత అనేక సంవత్సరాలుగా విరివిగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. చిరంజీవి జన్మదినోత్సవం అంటే తమకి పండుగ అని అందుకే వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన అభిమానులకి మెడల్స్, జ్ఞాపికలను అతిధుల చేతుల మీదుగా అందజేశారు.

అంగన్వాడీ కేంద్రంలో మంచి సేవలు అందించండి : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : అంగన్వాడీ కేంద్రం లో బాలింత లకు, గర్భిణీ స్త్రీ లకు చక్కగా మంచి సేవలు అందజేసి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం రాత్రి 8 గంటలకు పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మండలం లోని గులుమూరు పంచాయతీ అంగన్వాడీ కార్యకర్తగా చిట్టి రోతు అరుణ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు ద్వారా బాలింత లకు, గర్భిణీ లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సిడి పివో విమల కుమారి, గులుమూరు ఎంపీటీసీ బెవర గంగాధర్, వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు వారణాసి సింహచలం, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగ పల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

బాబును గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేద్దాం

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేద్దామని టెక్కలి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షురాలు పూజారి శైలజ అన్నారు. ఆమె ఆదివారం మండలంలోగల పట్టుపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా మండల తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి మహాశక్తి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసిపి చేస్తున్న ఆరాచకాల గురించి ప్రజలకు వివరించి టీడిపిని తెలిపించుకుంటేనే రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవాది సింహాద్రమ్మ, బెండి అన్నపూర్ణ, వాన లక్ష్మి, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, గొండు లక్ష్మణరావు, శిమ్మ నారాయణరావు, పల్లి రాంబాబు, బాడాన రమణమ్మ, కోరాడ గోవిందరావు తదితరులు ఉన్నారు.

అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గ అభివృద్ధికి కృషి

- జడ్పీచైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి: అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రమైన కవిటిలో అగ్నికుల క్షత్రియ భవన నిర్మాణ పనులకు శాసన మండలి సభ్యులు నర్తు రామారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ తో కలిసి జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ సాయిరాజ్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు సామాన్యాయం కల్పించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని అన్నారు. జిల్లా పరిషత్ నిధులు 5 లక్షల రూపాయలు వెచ్చించి అగ్నికుల క్షత్రియ సామాజిక భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, బెంధాలం జయప్రకాశ్, ఎంపీటీసీ పూడి నీలాచలం, ఎంపీటీసీ మానెక శంకర్ ప్రాధాన్, అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గ నాయకులు పోల్లాయి లక్ష్మణ మూర్తి, రెడ్డిక జేఏసీ సెక్రెటరి భార్ల నాగభూషణం, వైయస్ రమణ, ఎంపీటీసీ ప్రతినిది దుద్ది ధర్మరావు, పిన్నింటి జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న విశాఖ జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అరసవల్లి: ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని ఆదివారం ఉదయం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున కుటుంబసమేతంగా దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు.

- ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం 07.00 గంటలకు ధర్మపథంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు (ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అనివెట్టి మండపంలో శ్రీకాకుళం వాస్తవ్యులు సర్వాత్మిక నర్తన కళాక్షేత్రం వారు కూచిపూడి నృత్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువు రామ కౌండిన్య, ఆలయ పాలకమండలి సభ్యులు ద్వారపు అనురాధ, సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు, ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ ఉన్నారు.

జీవితంలో తాగునీటిని జాగ్రత్తగా వాడుకోవాలి

రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు
పాఠశాలకు త్రాగునీటి ప్రాజెక్ట్ ఏర్పాటు చేసిన సోంపేట రోటరీ

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో శ్రీశయనవీధిలో గల ఎంపీయుపీ పాఠశాలలో పిల్లలకు తాగునీరు ఇబ్బందులు లేకుండా సోంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ప్రాజెక్టను ఏర్పాటు చేసి రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు ప్రారంభిస్తూ జీవితంలో తాగునీటిని చాలా జాగ్రత్తగా వాడాలని విద్యార్థులకు గవర్నర్ సూచించారు. ఈ మేరకు ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీశయనవీధిలో గల ప్రభుత్వ పాఠశాలలో సోంపేట రోటరీక్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విజ్ఞానం కోసం చదువుకోవాలని, పేదరికాన్ని అధిగమించాలంటే అది ఒక విద్య అన్న ఆయుధంతోనే సాధ్యమని వివరించారు. వందమంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో కేవలం రెండు మొక్కలు ఉన్నాయని ప్రతి విద్యార్థి పుట్టిన రోజు సందర్భంగా ఒకమొక్కను నాటించి తనతోపాటుగా మొక్కలు ఆరోగ్యంతో పెరగడానికి ఒక చక్కని ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ఆక్సిజన్ యొక్క విలువను తెలియజేస్తూ విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తిండి లేకపోయినా బ్రతకగలమని ఆక్సిజన్ లేకుంటే బతకడం కష్టమని పొట్టి శ్రీరాములు52 రోజులు ఆహారం లేకుండా బ్రతికారని, అదే ఆక్సిజన్ లేకుంటే నిమిషం కూడా బతకడం కష్టమని ఆక్సిజన్ ప్రాధాన్యం తెలియజేస్తూ ఇందులో భాగంగా పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను తెలియపరుస్తూ విద్యార్థికి అవగాహన కల్పించారు. పాఠశాలలో వాటర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసిన రోటరీ ప్రతినిధి మల్ల తిరుమలరావుకు ఘనంగా సన్మానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకుతమ పాఠశాలలో ఐరన్‌గ్రిల్‌లేక ఇబ్బంది పడుతున్నామని తెలియజేసిన వెంటనే మల్లా తిరుమలరావు స్పందిస్తూ తాను ఏర్పాటు చేస్తానని ముందుకు రావడంతో స్థానికులతో పాటుగా రోటరీ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది రోటరీ సేవలో భాగంగా మల్లా తిరుమలరావు అందిస్తున్న ఆర్థిక సేవలు కోసం సోంపేట రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాకుమారి, ఉపాధ్యాయులు మెట్ట కూర్మారావు మాట్లాడుతూ గతంలో రోటరీక్లబ్ తరపున తమ పాఠశాలకు 30వేల రూపాయలు ల్యాప్‌టాప్‌ను అందజేశారని తమ పాఠశాల అభివృద్ధిలో భాగంగా రోటరీ అందిస్తున్న సేవలు గొప్పవని అన్నారు. అనంతరం దుగ్గుచెరువుగట్టువీధిలో గల లోకనాథేశ్వర ఆలయం పరిధిలో నిర్మాణ దశలో ఉన్న పేదల ఉచిత కళ్యాణ మండపం గవర్నర్‌తో పాటుగా ఇతర సభ్యులుపరిశీలిస్తూ మండపం ఆవరణలో పచ్చని మొక్కలు నాటారు. మండపం అభివృద్ధి విషయంలో ఆర్థికపరమైన విషయంలో రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు అందిస్తున్న సేవలపై గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ దినేష్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ పి.వి.కృష్ణారావు, రోటరీ ప్రతినిధులు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: నగరంలోని డేఅండ్ నైట్ జంక్షన్ న్యూ బ్రిడ్జి రోడ్డు వద్ద డాక్టర్ లక్ష్మీనారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరో, డెంటల్ కేర్ సెంటర్ ను కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి ప్రారంభించారు. అధునాతన సౌకర్యాలతో ఆసుపత్రి ప్రారంభం కావడం అభినందనీయమని దూర ప్రాంతాలకు న్యూరో వైద్యం కోసం వెళ్లనవసరం లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాద్ నిమ్స్ తో పాటు ప్రముఖ ఆసుపత్రిలో న్యూరో వైద్యుని పురుడుగా డాక్టర్ లక్ష్మీనారాయణకు ఎంతో పేరు ఉందని అటువంటి వ్యక్తి శ్రీకాకుళంలో ఆసుపత్రి ప్రారంభించడం శుభపరిణామమన్నారు. మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఉత్తమ వైద్యుడిగా రాష్ట్రస్థాయిలో పలుమార్లు వైద్యనిపుణులుగా అవార్డులు అందుకున్న వ్యక్తి లక్ష్మీనారాయణ అని కొనియాడారు. మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎంవి పద్మావతి మాట్లాడుతూ అధినాతన వైద్య సేవలు సిక్కోలు ప్రజలకు అందుబాటులో లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వైకాపా యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ న్యూరో వైద్యనిపుణుడిగా విశిష్ట సేవలు అందించిన డాక్టర్ లక్ష్మీనారాయణ సొంతంగా ఆసుపత్రి ప్రారంభించడం ద్వారా జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలని ఆకాంక్షించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, డాక్టర్ దానేటి శ్రీధర్, డాక్టర్ గూడేన సోమేశ్వరరావు, డాక్టర్ మందులమోహన్ రావు,రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు, డాక్టర్ వజ్జ బాలరాజు, జర్నలిస్ట్ సంఘ రాష్ట్ర నేత కొంక్యాన వేణుగోపాల్, డాక్టర్ బాన్న త్రినాధరావు వివిధ విభాగాలను ప్రారంభించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సౌకర్యాలను ఆసుపత్రి అధినేతలు, న్యూరో సర్జన్ డాక్టర్ పైల లక్ష్మీనారాయణ, డెంటల్ సర్జన్ డాక్టర్ పేడాడ ఇందిర వివరించారు. ప్రముఖ వైద్య నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు పరామర్శించిన కిల్లి దంపతులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం చీపుర్లపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మెండ రమేష్ అనారోగ్యంతో బాధపడు తున్నాడని తెలుసుకొన్న మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కిల్లి రామ్మోహన్ నాయుడులు ఆదివారం వారి స్వగృహంకు వెళ్ళి రమేష్‌కు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీకి సేవలు అందించాలని వారు కోరారు. అలాగే ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన పాలిన వరహాలమ్మ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ విప్ బొడ్డు అప్పన్న తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-నందిగాం: మండలంలోని కాపు తెంబూరు గ్రామంలో భూలోకమాత అమ్మవారి ఆలయ నిర్మాణానికి గ్రామస్థలంతా కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. చాలా ఏళ్లుగా అమ్మవారి గుడి నిర్మించాలని అనుకున్నారు. ఈ స్థలాన్ని పాటి సంపత్ రావు ఉచితంగా ఇచ్చారు. అలాగే ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చు అంతా తానే భరిస్తానని సంపతిరావు హామీఇచ్చారు. మరికొంత మంది గ్రామస్థులు కొంత సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రాల ధర్మారావు, కొల్లి దీనబంధు, ధర్మారావు, తమ్మినాయడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తాం

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందిస్తామని, ఎవరికైనా ప్రభుత్వ పథకాల అందకపోతే దరఖాస్తు చేసుకుంటే తక్షణమే పరిష్కరించి అందించడం జరుగుతుందని పలాస పిఏసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి అన్నారు. మండలంలోని బ్రాహ్మణ తర్ల గ్రామంలో ఆదివారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి లేదా వీధుల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా తదితర అంశాలను ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ తర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, చాలా వీధుల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. త్వరలో సచివాలయ భవన నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దంతం వైకుంఠరావు క్రర గంగాధరరావు, కోరాడ నాగరాజు. వార్డు నెంబర్ పొందర.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

28 ద్విచక్ర వాహనాలు సీజ్

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ పెట్టుకొని వాహనాలను గుర్తించి 28 ద్విచక్ర వాహనాలను ఆదివారం సీజ్ చేసామని కాశీబుగ్గ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్ చేస్తే మొదటిసారిగా అపరాజు వసూలు చేస్తామని, రెండోసారి పట్టుపడితే సీజ్ చేసి కోర్టుకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ఇటీవల మున్సిపల్ సమావేశంలో చెప్పిన విధంగా ట్రాఫిక్ పై ప్రత్యేక కార్యచరణలో భాగంగా ట్రిపుల్ రైడింగ్ వాహనాలను పట్టుకోవడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

తెప్పలకు సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-పలాస: ఒడిస్సా రాష్ట్రం బరంపురంలో ఆంధ్ర భాషా బి వర్ధనీ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ రచయితీ డాక్టర్ తుర్లపాటి రాజేశ్వరి రచించిన భారత స్వాతంత్ర్యంలో ఒడిశా, తెలుగు యోధులు పుస్తకావిష్కరణ సభలో పలాస జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పూడిపెద్ది సత్యనారాయణ, నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత వైస్‌చాన్సలర్ ప్రోఫెసర్ బాలమోహన్ దాస్‌లు పాల్గొన్నారు.